**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 సంచిక : 305 శనివారం 7-06-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 2 వెల : 5 రూ/.


## కేటీఆర్‌కు సుప్రీం కోర్టు నోటీసులు

### ఆత్రం సుగుణ పిటిషన్‌పై విచారణ

న్యూఢిల్లీ, జూన్ 6 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పేరుతో రూ.25 వేలకోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం తరలించిందంటూ కేటీఆర్ చేసిన ఆరోపణలు తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశాయంటూ ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో గత ఏడాది సెప్టెంబర్ 30న కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. తనపై తప్పుడు కేసును బనాయించారని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 21న తుది తీర్పును వెలువరించింది. హైకోర్టు తీర్పును ఆత్రం సుగుణ మే 19న సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్ శుక్రవారం జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీషచంద్రశర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. సుగుణ పిటిషన్‌కు సమాధానం చెప్పాలంటూ ప్రతివాదులుగా ఉన్న కేటీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే

# పహల్గామ్ దాడి లక్ష్యం



**జమ్మూకాశ్మీర్:** ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చిందని ప్రధాని అన్నారు. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను అధిగమించిందని, ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు.

**పాకిస్థాన్ నిరంతరం..**

ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, దేశ ప్రజల ఐక్యత ఈ దాడులను తిప్పికొట్టాయని వెల్లడించారు. పహల్గామ్‌లో దాడి కేవలం పౌరులపై జరిగింది మాత్రమే కాదన్నారు. ఈ దాడి భారతదేశంలో అల్లర్లు రెచ్చగొట్టి, శాంతిని అస్థిరపరచాలనే లక్ష్యంతో జరిగిన వ్యూహాత్మక చర్య అని మోదీ వ్యాఖ్యానించారు.

**వందే భారత్ కూడా..**

చీనాబ్ వంతెనను పరిశీలించిన ప్రధాని మోదీ దాన్ని నిర్మించిన కార్మికులతో మాట్లాడారు. ఆ తర్వాత, అదే ట్రాక్‌పై నిర్మించిన అంజి వంతెననూ ఆయన ప్రారంభించారు. దేశంలో కేబుల్ స్టేడ్ టెక్నాలజీపై నిర్మించిన మొట్టమొదటి రైల్వే వంతెన ఇది. ఈ చారిత్రాత్మక వంతెన కాశ్మీర్ లోయను మొత్తం భారతదేశంతో అనుసంధానించడమే కాకుండా, ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. దీంతోపాటు కాట్రా, శ్రీనగర్‌లను కలిపే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు ద్వారా జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణం 3 గంటలు తగ్గనుంది.

**రైతులకు కూడా..**

చీనాబ్, అంజీ వంతెనలను భారతదేశ ఇంజనీరింగ్ శక్తి, ఆకాంక్షల సంకేతంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెనలు ఈఫిల్ టవర్ కంటే ఎత్తైనవని, పీర్ పంజాల్ కొండల సవాళ్లను అధిగమించి నిర్మించారని పేర్కొన్నారు. ఈ వంతెనలు కేవలం ఇంజనీరింగ్ అద్భుతాలు మాత్రమే కాదని, కాశ్మీర్ ఆర్థిక వృద్ధికి కొత్త శకాన్ని తీసుకొస్తాయని మోదీ వెల్లడించారు. ఈ వంతెనల ద్వారా కాశ్మీర్ ఆపిల్స్ జాతీయ మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, సమయానికి చేరుకుంటాయన్నారు. దీనివల్ల స్థానిక రైతులకూ లాభం చేకూరుతుందని ప్రధాని మోదీ చెప్పారు.

## క్లీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు

# అన్ని చర్యలు

- క్రిటికల్ మినరల్స్ కోసం పలు దేశాలతో ఒప్పందాలు
- కోల్ ఇండియా లాంటి కేంద్ర సంస్థలు
- విదేశాల్లో గనుల నుంచి క్రిటికల్ మినరల్స్‌ను వెలికితీయాలి

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**



**న్యూఢిల్లీ, జూన్ 6 :** కర్బన ఉద్గారాలను తక్కువగా విడుదల చేసే ఇంధనాలను(క్లీన్ ఎనర్జీ) ప్రోత్సహించడంలో భాగంగా లిథియం, కోబాల్ట్‌లతో పాటు అత్యంత అరుదైన ఖనిజ వనరులను(క్రిటికల్ మినరల్స్) వెలికితీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అర్జెంటీనాలోని క్యాటామార్కా ప్రావిన్స్‌లో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాబిల్ ఇప్పటికే 15 వేల హెక్టార్ల ప్రాంతంలో లిథియాన్ని వెలికితీస్తోందని తెలిపారు. అరుదైన ఖనిజ వనరుల శుద్ధిపై శుక్రవారం ఢిల్లీలో జరిగిన సెమినార్‌లో కిషన్ రెడ్డి మాట్లాడారు. కోల్ ఇండియా, హిందుస్థాన్ కాపర్, సింగరేణి సంస్థలు దేశంలో, విదేశాల్లో గనులను సొంతం చేసుకుని, ఖనిజాల వెలికితీత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విదేశాల్లో ఉన్న ఖనిజ వనరులను వెలికితీసి, దిగుమతి చేసుకోవడానికి ఆస్ట్రేలియా, అర్జెంటీనా, చిలీ వంటి దేశాలతో భారత్ ఇప్పటికే ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం భారత్ ఈ క్రిటికల్ మినరల్స్‌ను 100 విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. 2040 నాటికి వీటి డిమాండ్ 4 నుంచి 6 రెట్లు పెరగనుందని కిషన్‌రెడ్డి చెప్పారు.

## డాదిలో 'టాస్క్' ద్వారా

# 4,100 ఉద్యోగాలు

**గరిష్ఠ వార్షిక ప్యాకేజీ రూ.11 లక్షలు, కనిష్టం రూ.2.4 లక్షలు**

**1,37,677 మంది విద్యార్థులు, 2,791 మంది ఫ్యాకల్టీకి శిక్షణ**

**వికలాంగులు ఎదిగేందుకు టాటా ట్రస్ట్‌తో ఒప్పందం: శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, జూన్ 6:** రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 4,100 మంది ఉద్యోగాలు సాధించడంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) కీలక పాత్ర పోషించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 6 వేలకు తగ్గొద్దని లక్ష్యాన్ని నిర్దేశించారు. శుక్రవారం సచివాలయంలో 'టాస్క్' చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు నైపుణ్యాలను అందించడంలో టాస్క్ గణనీయమైన పురోగతి సాధించిందని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక శిక్షణను అందిస్తోందని తెలిపారు. ఈ ఏడాది టాస్క్ సంస్థ రికార్డు స్థాయిలో 1,37,677 మంది విద్యార్థులు, 2,791 మంది ఫ్యాకల్టీ సభ్యులకు వివిధ సాంకేతిక, నైపుణ్య అంశాల్లో శిక్షణ అందించింద ని శ్రీధర్ బాబు వెల్లడించారు. వెరిస్క్ అనలైటిక్స్ అనే అమెరికన్ కంపెనీ ఏడాదికి రూ.11 లక్షల ప్యాకేజీతో సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకోగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్(యూబీఎస్) రూ.6 లక్షల వార్షిక ప్యాకేజీతో 63 మందిని నియమించుకుందని తెలిపారు. హ్యుండాయ్ మోబిస్ సంస్థ టాస్క్ ద్వారా 42మందికి శిక్షణ అందిం చి ఉద్యోగాల్లో నియమించుకుందని వివరించారు. ఉద్యోగాలు సాధించిన మొత్తం 4100 మందిలో, కనీస వార్షిక ప్యాకేజీ రూ.2.4 లక్షలుగా ఉందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# బనకచర్లపై ఉత్తమ్ మాటలు విడ్డూరం

- స్టడీ చేయలేదనడం బాధ్యతారాహిత్యమే - చంద్రబాబు కనుసన్నల్లో కేంద్రమంత్రులు
- బనకచర్లపై సుప్రీం కోర్టుకెళ్తాం: హరీశ్



**దుబ్బాక/హైదరాబాద్, జూన్ 6:** ఏపీ అక్రమంగా నిర్మించాలనుకుంటున్న బనకచర్ల ప్రాజెక్టుపై తాను స్టడీ చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, అది బాధ్యతారాహిత్యమేనని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ గోదావరిలో వాటాను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర క్యాబినెట్ భేటీలో బనకచర్లపై మాట్లాడేందుకు మంత్రులకు సమయం లేదా..? ఐదుగంటల పాటు జరిగిన సమావేశంలో కమీషన్లు, పర్సంటేజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కుమార్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇద్దరూ ఏపీ సీఎం చంద్రబాబుకు దాసోహం అయ్యారన్నారు. రేవంత్‌రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటే, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా సతీసమేతంగా విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తినొచ్చారని వ్యాఖ్యానించారు. పదేళ్ల రాష్ట్ర చరిత్రలో కృష్ణా జలాల్లో తక్కువ నీటిని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వాడామని, కిందికి నీళ్లు వదిలి, ఆంధ్రాకు లాభం చేకూర్చి ఖమ్మం, నల్లగొండ జిల్లా రైతుల పంటలు ఎండబెట్టారని మండిపడ్డారు. చీటికిమాటికి ఒంటికాళ్లమీద లేచే బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు గోదావరి–బనకచర్ల మీద ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల శాశ్వతంగా తెలంగాణ తన నీటి వాటాను కోల్పోయో ప్రమాదం ఉందని, హైదరాబాద్‌కు తాగునీటి సమస్య ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు చంద్రబాబు కనుసన్నల్లోనే మెదులుతున్నారని ఆరోపించారు. బనకర్లపై బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్తుందని ఆయన చెప్పారు.

**ఉద్యోగులకు కనీసం మూడు డీఏలైనా ఇవ్వాలి: బీఆర్ఎస్**

కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాదిన్నరకాలం గడిచినా.. ఎన్నికల హామీలను అమలు చేయడంలేదని, క్యాబినెట్ సమావేశంలోనూ.. దీనిపై చర్చించకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేతలు అన్నారు. శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి, పార్టీ నేత జి.దేవీప్రసాద్ శుక్రవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు.

# అది కేసీఆర్ నిర్ణయమే

- ఆయనతో పాటు నాటి మంత్రి వర్గమూ కాళేశ్వరం బ్యారేజీలు కట్టాలని తీర్మానించింది
- తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర అభ్యంతరాలు తెలిపింది - అక్కడ నీటి లభ్యత లేదంటూ సీడబ్ల్యూసీ లేఖ రాసింది
- తాగు, సాగు నీటి అవసరాల రీత్యానే ప్రాజెక్టు రీడిజైన్ - కాళేశ్వరం తొలి అంచనా వ్యయం రూ.60 వేల కోట్లే..
- ఆ తర్వాత పలు మార్పులతో రూ.80 వేల కోట్లకు: ఈటల



**హైదరాబాద్, జూన్ 6:**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా బ్యారేజీలు నిర్మించాలన్న నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్, మంత్రివర్గం కలిసి తీసుకున్నదేనని అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా శుక్రవారం జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఎదుట ఆయన హాజరయ్యారు. 18నిమిషాల పాటు కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబులు ఇచ్చారు. "రూ.38వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తే ముంపు సమస్యతోపాటు అభయారణ్యానికి ఇబ్బందులు ఏర్పడతాయంటూ మహారాష్ట్ర అభ్యంతరాలు తెలిపింది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) అప్పట్లో లేఖ రాసింది. 152అడుగుల ఎత్తులో తుమ్మిడిహెట్టి కట్టడానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదు. 148 అడుగులకు తగ్గించుకుంటే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 30 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాలకు 15 టీఎంసీలు, గ్రామీణ తాగునీటి అవసరాలకు 10 టీఎంసీలు క లుపుకొని ప్రతిపాదిత 16.6 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించలేని పరిస్థితుల్లో ప్రాణహిత–చేవెళ్లను రీడిజైన్ చేశారు. తుమ్మిడిహెట్టి నుంచి నీరు తీసుకోలేమని తెలిసే హరీశ్‌రావు నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు. ఆ కమిటీలో నేను, తుమ్మల నాగేశ్వరరావు సభ్యులుగా ఉన్నాం. ఆ నివేదికను నీటి పారుదల శాఖ పరిశీలించి, నిర్ణయం తీసుకుంది. ప్రతిపాదన దశలో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.60వేల కోట్లే. కాలక్రమంలో రైతుల విజ్ఞప్తులతో పలు మార్పుల అనంతరం అది రూ.80వేలకోట్లకు పెరిగింది. ఆ తర్వాత ఎంతకు చేరిందో నాకు తెలియదు" అని పేర్కొన్నారు.

# బీజాపూర్‌లో మరో ఎన్‌కౌంటర్!

**మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్ మృతి.. ఏకే 47 స్వాధీనం**



**చర్ల/మంచిర్యాల/ఆసిఫాబాద్, జూన్ 6:** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. శుక్రవారం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్కు అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో తెలంగాణ మావోయిస్టు పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. గురువారం ఇదే అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతి చెందిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, బలగాల మధ్య అడపా దడపా ఎన్‌కౌంటర్లు జరిగాయని బీజాపూర్ పోలీసులు తెలిపారు. అలా జరిగిన ఎదురుకాల్పుల్లో భాస్కర్ మరణించాడని, అతని వద్ద నుంచి ఏకే47 తుపాకీని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అతను కొమురంభీం, మంచిర్యాల ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఘటనా స్థలం నుంచి భారీ సంఖ్యలో పేలుడు వస్తువులు, విప్లవ పుస్తకాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. నేషనల్ పార్కు అడవుల్లో కూంబింగ్ జరుగుతోందని పోలీసులు చెబుతున్నారు. ఆదిలాబాద్‌జిల్లా బోథ్ మండలం పొచ్చర్లకు చెందిన అడెల్లు అలియాస్ భాస్కర్ 1995లో సాయుధ పోరాటం వైపు అడుగులు వేశాడు. జిల్లాలోని రామకృష్ణాపూర్‌లో ఆర్ఎంపీ వైద్యుడిగా ఉన్నప్పుడే పీపుల్స్ వార్ పార్టీతో సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ఉత్తర తెలంగాణలోని పలుప్రాంతాల్లో ఆ పార్టీలో పనిచేశాడు. అనంతరం మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాడు. భాస్కర్‌పై 30కి పైగా కేసులు ఉన్నాయి. రూ.25 లక్షల రివార్డు ఉంది.

**ఇద్దరినీ పట్టుకొని చంపారా?**

సుధాకర్, భాస్కర్‌లు వరుస ఎన్‌కౌంటర్లలో మరణించడం గమనార్హం. ఈ ఎన్‌కౌంటర్లలో ఇతర మావోయిస్టులు ఎవరూ మరణించకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరికి రక్షణ వలయం ఉంటుంది. కేవలం ఈ ఇద్దరే చనిపోవడంపై పలువురు పట్టుకొని హత్య చేశారని ఆరోపిస్తున్నారు. మీడియాలో వచ్చిన అడెల్లు ఫొటోలను చూసి తమ తమ్ముడేనని నిర్ధారించుకున్నామని అడెల్లు సోదరుడు సీతారం తెలిపారు. ప్రభుత్వం మృతదేహాన్ని పంపిస్తే అంత్యక్రియలు చేసి, రుణం తీర్చుకుంటామన్నారు.

## నువ్వు బీజేపీ ఎంపీవా?

# బీఆర్ఎస్ నేతవా?

**బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై జగ్గారెడ్డి మండిపాటు**

**హైదరాబాద్, జూన్ 6:** ఈటల రాజేందర్.. నువ్వు బీజేపీ ఎంపీవా? బీఆర్ఎస్ నేతవా? అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిలదీశారు. గతంలో పీసీసీ చీఫ్‌గా చేసినా.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినా కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి ఒక్కటే విధానంతో ఉన్నారని తెలిపారు. గాంధీభవన్‌లో శుక్రవారం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు హాజరైన ఈటల రాజేందర్.. కేసీఆర్‌కు క్లీన్‌చిట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లినప్పుడు కేసీఆర్, హరీశ్‌పై పెద్ద పెద్ద డైలాగ్స్ వేస్తివి కదా.. కమిషన్ ముందుకెళ్లగానే ఏమైంది? అని ప్రశ్నించారు. ఈటల స్టేట్‌మెంట్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమర్థిస్తారా? లేక వ్యతిరేకిస్తారా? వెంటనే జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. "కమిషన్ విచారణలో నీ మెడకు ఎక్కడ చుట్టుకుంటుందోనని కేసీఆర్‌తో కమిట్ అయ్యావా? అది కూడా కిషన్‌రెడ్డికి చెప్పే కమిట్ అయినట్లు మాకు అనుమానం ఉంది. బీజేపీ ఢిల్లీ నేతల డైరక్షన్‌లోనే కేసీఆర్‌కు క్లీన్‌చిట్ ఇచ్చినట్టుగా ఉంది" అని మండిపడ్డారు. పదేళ్లపాటు బీఆర్ఎసకు కాళేశ్వరం ఏటీఎంలా మారిందంటూ స్వయంగా మోదీ, అమిత్‌షా విమర్శించారని, ఇప్పుడు కూడా ఆ మాటకే కట్టుబడి ఉన్నారా? లేదా? వెంటనే బదులివ్వాలని డిమాండ్ చేశారు.

# సంఘటిత సహకార శక్తి పెంపు కోసం సక్మృషి ఉద్యమం

## విజయవంతమైన 13వ వార్షిక మహాసభ- అధ్యక్షులుగా ఎన్నికైన దాసరి రమేష్



**తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 06:** గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందని నర్సంపేట పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు.సంఘంలో 2024 జనవరి నుండి 2025 మార్చి నెల వరకు జరిగిన లావాదేవీలు,ఆస్తుల వివరాల పట్ల నివేదిక రూపంలో మహాసభలో ప్రవేశపెట్టగా హాజరైన పాలకవర్గం, సభ్యులు ఆమోదం తెలిపినారు. పొదుపు సంఘంలో నిర్వహిస్తున్న వివిధ ఖాతాల పట్ల మహాసభలో చర్చించి సంఘం అభివృద్ధి కోసం పలు సలహాలు సూచనలతో చర్చించుకున్నారు. 2025 మార్చి నెల వరకు 508 మంది సభ్యులతో రూ 1 కోటి 4 లక్షల 89 వేల రూపాయల నిధులతో సంఘం నడుస్తున్నట్లు గణకుడు కూరపాటి ఏకాంబరం తెలియజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన సహవికాస ధర్మకర్త ధర్మవతి,డిపి ప్రవంతి మాట్లాడుతూ... సంఘం సమర్థవంతమైన సేవలు అందించడం ద్వారా సభ్యుల ఆర్థిక సాంఘిక స్థితిని మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. ఆర్థిక అవసరాలను తీర్చడం కోసం స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడుతు న్నాయని పేర్కొన్నారు. సమితి అధ్యక్షుడు చలికంటి కొమురయ్య సంఘ సభ్యులు మరణించగా మౌనం పాటించారు.

**నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నిక**

2025 - 26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక కోసం ఎన్నికల నిర్వహించగా సంఘం అధ్యక్షులుగా దాసరి రమేష్ , ఉపాధ్యక్షులుగా ఊరటి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘ ఎన్నికల అధికారులు నాగుల్ మీరా,గుంటి అశోక్ ప్రకటించారు.

**సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన దాసరి రమేష్...**

ఖానాపురం మండల కేంద్రంలో సహ వికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖానాపురం పురుషుల పొదుపు సంఘం 13వ వార్షిక మహాసభలో అధ్యక్షులుగా దాసరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దాసరి రమేష్ మాట్లాడుతూ తన ఎన్నిక పట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు.అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సమితిలోని సంఘాల అధ్యక్షులు, గణకులు ఉపాధ్యక్షులు ఉరటి అనిల్, పాలకవర్గం సభ్యులు గులాం నబీ,నెల్లూరి మనోహర్,గులాం మహ్మద్, ఇస్మాయిల్, ఉప్పు రాజు, చేరాల కనకచారి, సిరిపోతుల విక్రమ్, బోడ దేవా, గంద్రాతి మహేందర్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో అంగరంగ వైభవంగా బడిబాట



**తొవ్వ, మహబూబాబాద్. మే 06**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద బడిబాట కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా %రి%నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వాట్సల్ టొప్పో బడిబాట ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. బడిబాట ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు. విద్యాశాఖ నిర్వహించిన ఈ ర్యాలీ విద్యాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించింది.మదర్ థెరిస్సా సెంటర్ వద్ద విద్యార్థులు మరియు అధికారులు కలిసి మానవహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సంకల్ప ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ, ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అనే సందేశాన్ని ఈ బడిబాట కార్యక్రమం ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలుపుతూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ బడి అంటే అమ్మ ఒడి అని, ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ వాతావరణంలో విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందు ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్ట్స్ పుస్తకాలు, నోట్ బుక్స్, యూనీఫారమ్ లతో పాటు నాణ్యమైన, గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా బృందం, సర్కిల్ ఇన్స్పెక్టర్, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలంలో వచ్చేవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**తొవ్వ,మహబూబాబాద్, జూన్.06**

వర్షాకాలంలో వచ్చేవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగాశుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, అరికట్టాలని, మున్సిపల్ సిబ్బంది అప్రమంతంగా ఉండాలని, డ్రైనేజీ నీరు నిలవకుండా చూడాలని, మెప్మా సిబ్బందిని కోరారు.అదేవిధంగా ఈ శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధి లు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నీటి సంబంధిత వ్యాధుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని, గత సంవత్సరం మాదిరిగా డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని క్లోరినేషన్ చేసిన నీటినే త్రాగాలని, మెప్మా సిబ్బంది అందరికీ బీపీ షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ



కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ మౌనిక, డాక్టర్ సురేష్, కె వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మున్సిపల్ డి.ఈ ఉపేందర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల భారంపై కదిలిన జర్నలిస్టులు

## డీఈఓ హామీతో ఊరట



**తొవ్వ, మహబూబాబాద్. జూన్,**

%మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పాత్రికేయుల పిల్లలకు ఫీజులలో రాయితీ కల్పించి ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే, హెచ్-143) సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం సంఘం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) డాక్టర్ ఎ రవీందర్ రెడ్డి గారిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య అర్బన్ అధ్యక్షులు హనుమండ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... సమాజంలో నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాల ప్రచారానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి పిల్లల చదువులకు అధిక ఫీజులు భారంగా మారుతున్నాయని, ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో అర్థం చేసుకొని జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇచ్చేలా విద్యాశాఖ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల విజ్ఞప్తిని సావధానంగా విన్న డీఈఓ, వారి పట్ల సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో త్వరలోనే చర్చించి, పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీల విషయంలో నిబంధనలకు అనుగుణంగా తగిన న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.డీఈఓను కలిసిన వారిల టీయూడబ్ల్యూజే (హెచ్-143) కో కన్వీనర్ ఎండి గౌస్ పాషా ఉపాధ్యక్షులు రాచూరి లక్ష్మయ్య అమ్మటి వెంకన్న కోశాధికారి తప్పెట్ల రాజు సహాయ కార్యదర్శి తోకల రామచంద్రు గుంటి శ్రీధర్ చక్రధర్ సీనియర్ జర్నలిస్టులు చందర్ రాచగొల్ల సత్యం మాలోతు సీతారాం ఇండ్లమహేష్ అంబాలకుమార్ తక్కల్లపల్లి శ్రీనివాస్ మాదాసు మహేష్ మనోహర్ తేజావత్ శ్రీను పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 06:

నర్సంపేట ఎం ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తోటకూరి సరిత - మధు యాదవ్ కుమార్తె హర్షిత ,చాణక్య యాదవ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహ్మదాపురం పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాలడుగుల జీవన్ , బీజేవైఎంజిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ,జూలూరి మనీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# బయ్యారంలో ఇంటర్ చదివే విద్యార్థినిలకు ఉచిత హాస్టల్ సౌకర్యం

**బయ్యారం,తోవ్వ,జూన్ 6.**

బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినిలకు ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ నందు భద్రతకు భరోసానిస్తూ ఉచిత వసతి,భోజన సదుపాయం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.విద్యార్థినీలు ఊరి దాటి బయట అడుగుపెట్టాలంటే భద్రత ప్రధాన సమస్యగా ఉంటుంది.బయ్యారం జూనియర్ కళాశాలలో చదువుకునే ఆడపిల్లలకు ఇలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్స్ అందుబాటులోకి తెచ్చింది.ఇక్కడ ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే విద్యార్థినిలకు అన్ని సౌకర్యాలతో ఉచిత హాస్టల్ వసతి,భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులు ఈ విషయం గమనించి బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఈ హాస్టల్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,హాస్టల్ వార్డెన్ కోరుతున్నారు.

# చిత్తాపురం అంగన్వాడి కేంద్రంలో బడిబాట



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జూన్ 06**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రెండున్నర సంవత్సరాల నుంచి ఐదేళ్లలోపు బడి ఈడు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ వెంకటరమణ మేడం సూపర్వైజర్ బాలమణి పాల్గొని మాట్లాడుతూ చిన్నారులకు మానసిక,శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన విద్య, సామూహిక అక్షరాభ్యాసాలు, పాలు, గుడ్డు, ఒక పూట సంపూర్ణ ఆహారం అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, ఆశ వర్కర్ కవిత, గ్రామపంచాయతీ సెక్రటరీ జలంధర్ రెడ్డి, ప్రీస్కూల్ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గంధంపల్లిలో ఘనంగా ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు



**బయ్యారం,తోవ్వ,జూన్ 6.**

బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి పంచాయతీ పరిధిలో గల ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర ఎంపీ బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా జూలకంటి సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,కడియాల వెంకటరామయ్య,కారు పోతుల రామ్మూర్తి,చల్లా సురేష్, కొలిపాక రవి, పెనుగొండ పుల్లయ్య,బొమ్మ కంటి రాంబాబు, పుల్లూరి బాలరాజు,బుర్ర దుర్గారావు,భూక్య శ్రీను,బాలకృష్ణ,గట్టు శ్రీను,నిమ్మగడ్డ శివ, భూక్య సతీష్,జంపాల కుమార్,మాచర్ల చుక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సారు.. జర సూడాలే ఎర్రబెల్లి గూడెం రోడ్డు

**ఏళ్లు గడిచిన ఎర్రబెల్లి గూడెం రోడ్డు నిర్మాణం జరగట్లే! -పాలకుల నిర్లక్ష్యమా? అధికారుల అలసత్వమా?**

**20 23లో 7 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన - సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని నిర్మాణం**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 06**
గత పాలకుల వైఫల్యాలు, పాలకుల నిరంకుశత్వం, అహంకారపూరిత వ్యాఖ్యల తోపాటు భూకబ్జాలు వెరసి ప్రభుత్వ పడిపోవడానికి కారణమయ్యాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చి 18 నెలలు అవుతున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అన్న సామెత లాగా తయారైంది మండలంలోని రోడ్ల దుస్థితి. మండలంలో ని కాచికల్ ఎక్స్ రోడ్డు నుండి ఎర్రబెల్లి గూడెం శివారు గువ్వల గుట్ట తండా వరకు ఏడు కిలోమీటర్ల మేర రోడ్డు పునర్నిర్మాణం కోసం గత ప్రభుత్వం ఏడు కోట్ల రూపాయలను మంజూరు చేసి 20 23 ఎన్నికల నోటిఫికేషన్ ముందు రోజు హడావుడిగా అప్పటి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. కాగా టెండర్లు దక్కించుకున్న ఓ ప్రముఖ కాంట్రాక్టర్ నిర్మాణ పనులను కొద్ది నెలల తర్వాత చేపట్టి. కల్వర్టులు నిర్మాణం చేసి రోడ్డుకు ఇరువైపులా మట్టిని తీసి కంకర వేసి రోలింగ్ చేసి నిర్మాణ పనులు మధ్యలో ఆపివేశారు. దీంతో గతంలో ఉన్న రోడ్డు గుంతల మయం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు పట్టణ కేంద్రమైన తొర్రూరు తో పాటు మండల కేంద్రమైన నెల్లికుదురుకు వెళ్లడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అనేక కార్యక్రమాలకు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ వస్తున్న రోడ్డు నిర్మాణం పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో నేతలుగా చలామణి అవుతున్న నాయకులు సమస్యను ఎమ్మెల్యేకు విన్నవించడంలో వెనుకబడుతున్నారు అనడంలో సందేహం లేదు. రెండు సంవత్సరాలుగా రోడ్డు నిర్మాణం జరగకపోవడంతో మరింత గుంతల మయం కావడంతో ఆసుపత్రి అవసరాలకు వెళ్లే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలాగే ఉంటే గ్రామాల వారీగా కార్యాలయాలకు చేరుకొని ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నారు. అధికారులు నిద్రమత్తును వీడి తక్షణమే రోడ్డు నిర్మాణం జరపాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య

**మహబూబాబాద్ శాసనసభ్యులు డా మురళీ నాయక్-**

**తొవ్వ , కేసముద్రం, జూన్ 06:**
మండలం లోని బేరువాడ గ్రామం బోడమచ్య తండా గ్రామపంచాయతీలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం బోడమంచ్య తండా ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిం చారు. ఈ యొక్క బడి బాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చడం జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, డిజిటల్ విద్యాబోధన,స్కూల్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం,అటల్ టింకరింగ్, ల్యాబ్ వంటి అత్యాధునికమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. కావున గ్రామాలలో ఉన్న పేద ప్రజల పిల్లలకి నాణ్యమైన విద్య ను అందించడానికి వసతి గృహాల్లో డైట్ చార్జీలు పెంచి వారికి అన్ని విధాలుగా అందుకుంటూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం కావున ప్రతి ఒక్క పిల్లాడు ప్రభుత్వ పాఠశాలలో చదివించండి కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ స్కూల్ లలో అందిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి,అల్లం నాగేశ్వరరావు, గుగు లోత్ దస్రు నాయక్, బండారు వెంకన్న,జిల్లా నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు



**తొవ్వ,కేసముద్రం, జూన్ 06:**
మండలం లోని బోడా మంచ్యా తండాలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదినం సందర్భంగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలరాం నాయక్ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ,ఉన్నత పదవులు చేపట్టాలని, భగవంతుడు ఆయురా రోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు..ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,పిసిసి సభ్యులు గూగులోత్ దసురు నాయక్,మాజీ జడ్పీటీసీలు బండారు వెంకన్న,కదిరే సురేందర్ ,మార్కెట్ డైరెక్టర్ ఎండి అయ్యుబ్ ఖాన్,గ్రామ పార్టీ అధ్యక్షుడు చందు,సామల కుమార్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ బోడ మాలు,ముదిగిరి సాంబయ్య,శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ ముజ్జు,ఎండి సమీర్,తోట అఖిల్,అరుణ్ నాయక్, హరిక్రిష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డల కల సాకారమైన వేళ

**పెద్ద బాధ్యతను అప్పగించారు.. - బాధ్యతగా వ్యవరిస్తా,**

**అందరికి సమన్వయంతో పని చేస్తా.. - ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్**



**తొవ్వ, కేసముద్రం, జూన్ 06:** పేదింటి బిడ్డల కల సాకారమైన వేళ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.మండలం కేంద్రంలోని బోడ మంచ తండా,బేరవాడ, రంగాపురం, మద్రి తండా, సర్వపురం, నరసింహులగూడెం , పెనుగొండ గ్రామనీకి చెందిన 84 మంది నిరుపేదలైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరంమాట్లాడుతూ..ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబానికి ఒక ఆశ్రయం. తలదాచుకునే చోటు కలగడం ద్వారా. వారి జీవితం లో స్థిరత్వం కలుగుతుంది. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఇండ్ల స్థలాల పట్టాలు ఎంతో మంది పేదలకు భవిష్యత్తులో ఆర్థిక భద్రత కలిగించనున్నాయి అని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అవసరమైన వారందరికీ ఈ పథక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా మనందరం సమిష్టిగా కలిసి పని చేద్దామని డా మురళీ నాయక్ గారు పిలుపునిచ్చారు.పట్టాలు అందు కున్న లబ్దిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. స్వంత ఇల్లు కలగాలని ఎదురుచూస్తున్న తమ కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే డా మురళీ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారు వెంకన్న,జిల్లా నాయకులు, ఎంపీడీవో క్రాంతి, హౌసింగ్ ఏఈ అభినయ్ ,మండల నాయకులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్థాయి నేతలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనోత్సాహంతో జయశంకర్ బడిబాట కార్యక్రమం.




**బయ్యారం,తొవ్వ, జూన్ 6.**
బయ్యారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో శుక్రవారం బడిబాటలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పోటీ ప్రపంచంలో విద్య యొక్క ఆవశ్యకతను ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి చెబుతూ ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాముఖ్యతను పాఠశాలలో ఉండే నాణ్యమైన విద్యను,అలాగే తెలుగు,ఇంగ్లీష్ మధ్యమాలలో బోధన ఉన్నతమైనటువంటి విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉండడం ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణము, దుస్తుల పంపిణీతో పాటు పుస్తకాలు,నోట్ బుక్స్, పౌష్టికాహారం ఉచితంగా అందించడం విద్యార్థులకు వరమని తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం జయశంకర్ పడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, ఆర్, వెంటేశ్వరరావు,కొంపెల్లి బిక్షం ,రామేశ్వరరావు, రవీందర్,దస్తగిరి,కొలిపాక శ్రీనివాస్, లక్ష్మయ్య, హథిరామ్,విజయ,నజీమా సైదాబీలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన హెచ్డిఎఫ్సి లైఫ్ తెలంగాణ రీజినల్ ఆఫీసర్ మల్లూరి రాంబాబు



**తొవ్వ, కేసముద్రం, జూన్ 06**
:కేసముద్రం మున్సిపాలిటీలోని కొత్తూరు గ్రామానికి చెందిన (ఎన్ఆర్ఐ)బండి చైతన్య- ప్రభాకర్ దంపతుల కుమార్తెలు కవల పిల్లలు శాన్వి,తాన్వి ల వివి కన్వెన్షనల్ ఫంక్షన్ హాల్ లో నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ జరగగా ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హనుమకొండ కు చెందిన హెచ్డిఎఫ్సి లైఫ్ తెలంగాణ హెడ్ రీజినల్ ఆఫీసర్ మల్లూరి రాంబాబు పాల్గొని.. చిన్నారులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ దేవుడు ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ హుస్సేన్ నాయక్, ఉపాధ్యాయులు సిహెచ్ఐలయ్య, యుపిఎస్ నాయక్ పల్లి హెడ్మాస్టర్ ఏ యాకయ్య,వెంకటేశ్వర్లు కామేశ్వర్, జలంధర్, ప్రభాకర్,కరుణాకర్,సుధాకర్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహం అనేది జీవితంలో ఒక మధురమైన అనుభూతి

**నూతన వధూవరులకు కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ,గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు ల ఆశీర్వాదం**



**తొవ్వ,కేసముద్రం, జూన్ 06:**కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామానికి చెందిన నరేటి సురాంబ-కొమురయ్య గౌడ్ ల కుమారుడు సాయి కుమార్ గౌడ్ వివాహం పెళ్లి కుమార్తె సాత్విక తో పి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ కేసముద్రం రోడ్డు మహబూబాబాద్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న,మాజీ సర్పంచ్ ముధిగిరి సాంబయ్య,గొర్రె వెంకన్న గౌడ్,బీసీ నాయకులు వెంకన్న గౌడ్,రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం తన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్ ను ఖుర్బానీ చేయాలని అల్లాహ్ కలలో ఇబ్రహీంను ఆదేశించడం దానికి ఇబ్రహీం సిద్ధం కాగా దాన్ని స్వీకరించి ఇస్మాయిల్ కు బదులుగా స్వర్గం నుంచి ఒక పొట్టేలును (దుంబా) పంపి ఖుర్బానీ (దాతృత్వం). చేయమని చెప్పడమే బక్రీద్ పండుగ ప్రత్యేకత. ఇబ్రహీం త్యాగానికి ప్రతిఫలంగా ప్రాప్తించినదే "ఈదుల్ అజ్ హ" అనగా బక్రీదు పండుగ.

ముస్లింలు జరుపుకునే రెండు ప్రధానమైన పండుగలు మొట్టమొదటిది రంజాన్ కాగా రెండవది బక్రీద్. బక్రీదును "ఈద్ ఉల్ - అద్ హ " గా కూడా పిలుస్తారు. ఈ పండుగను త్యాగము మరియు విధేయతకు ప్రత్యేకగా ముస్లింలు భావిస్తారు .ఈ పండుగను ప్రవక్త ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం, దేవుడైన అల్లాహ్ పట్ల చూపించిన విధేయతను మరియు త్యాగాన్ని గుర్తుచేస్తుంది, అంతేగాక ఈ పండుగ దాతృత్వం యొక్క విలువలను తెలియపరుస్తుంది.

**బక్రీద్ చరిత్ర**

ఇస్లాం క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హజ్ పదవ తేదీన బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకుంటారు. బక్రీద్ పండుగ, పవిత్ర రంజాన్ మాసం 70 రోజుల తర్వాత జరుపుకునే మరో పవిత్రమైన పండుగ.

హజరత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వ సల్లం భగవంతుడైన అల్లాహ పై పూర్తి విశ్వాసం ఉన్న దేవుని సేవకుడు. ఒకసారి హజరత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రాణానికి ప్రాణమైన ఎంతో కాలము వేచి ఉండగా కలిగిన ప్రియాతి ప్రియమైన ఏకైక కుమారుడు ఇస్మాయిల్ సల్లల్లాహు అలైహి వసల్లం ను త్యాగం చేయాలని కలకంటాడు.

హజరత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ కలను దేవుని ( అల్లాహ్ )సందేశంగా భావించడమే కాక ఈ కలయే అల్లాహ్ ఆదేశముగా అంగీకరించి, తన పదేళ్ల కుమారుడైన ఇస్మాయిల్ ను దైవ మార్గంలో బలి ఇవ్వాలని నిర్ణయించుకుంటాడు, అయితే కుమారుడిని బలి ఇచ్చే సమయానికి, కుమారుడికి బదులుగా అల్లా స్వర్గం నుంచి ఓ పొట్టేలును ( దుంబ) పంపి కుర్బానీ చేయమని చెప్పడమే ఈ పండుగ యొక్క ప్రత్యేకత. ఇబ్రహీం త్యాగానికి ప్రతిఫలంగా ప్రాప్తించిన "ఈదుల్ హజ్ హ "యే బక్రీద్ పండుగ.

**హజ్ యాత్ర:**

ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం జిల్ హజ్ మాసం పదవ తేదీన బక్రీద్ పండుగను ముస్లింలు అత్యంత ఆరాధనతో జరుపుకుంటారు ఇదే రోజు పవిత్ర మక్కాలో హజ్ కూడా ప్రారంభమవుతుంది. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను కూడా ముస్లింలు ఈ మాసంలోనే ఆచరిస్తారు. మహమ్మద్ ప్రవక్త మక్కా నుండి మదీనాకు తరలి వెళ్లడాన్ని హిజ్రిగా పేర్కొంటారు ప్రతి ముస్లిం తన జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని కోరుకుంటారు.

అరబ్ దేశమైన, సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ మసీదులో కిబ్లా వైపు ప్రార్థనలు చేస్తారు. హజ్ యాత్రకు వెళ్లినవారు మక్కా నుండి మదీనా కు వెళ్ళి మహమ్మద్ ప్రవక్త సమాధిని తప్పక సందర్శిస్తారు.

**ఖుర్బానీ:**

బక్రీదులో బకర్ అనగా జంతువు ,ఈద్ అనగా పండుగనే అర్థాలు దాగి





ఉన్నాయి .జంతువును ఖుర్బానీ ( దానము) ఇచ్చే పండుగ కావున "ఈద్ ఉల్- జుహా "అని కూడా అంటారు. ఖుర్బానీ అనగా త్యాగము మరియు సమర్పణ అనే అర్థాలు ఉన్నాయి . దైవం కోసం త్యాగం చేయడం అనే భావం దీనిలో దాగి ఉన్నది. ప్రాణ త్యాగానికైనా వెనుకాడనిదే ఖుర్బానీ పరమార్థమని ముస్లింల విశ్వాసం అయితే ఖుర్బానీ అంటే రక్త మాంసాలను సమర్పించడం కాదు. హృదయంలో జనించే త్యాగము మరియు సమర్పణ అనే భావాల ప్రతిరూపం.

ఖుర్బానీ లో మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగము పేద ప్రజలకు రెండవ భాగము బంధువులకు మూడవ భాగము తన కుటుంబం కోసం పూర్తి నిస్వార్థంతో సమభావముతో వినియోగించాలి.

ఖుర్బానీ సమర్పించే జంతువులకు అవయవలోపము ఉండరాదు అవి పూర్తిగా ఆరోగ్యవంతమైనదై ఉండాలి. ఒంటె, మేక, గొర్రెను దైవ మార్గంలో సమర్పించ వచ్చును. ఐదేళ్ల వయస్సు పైబడిన ఒంటె, రెండేళ్లు పైబడిన ఎద్దు ,కనీసము ఏడాది వయసున్న మేక, గొర్రెలు ఖుర్బానీ కి అర్హతగా పేర్కొంటారు.

కుర్బానీ చేసే వ్యక్తి వడ్డీతో కూడిన అప్పులు ఇవ్వడం తీసుకోవడం చేయరాదు స్తోమత కలిగిన ప్రతి ముస్లిం ఖుర్బానీ ని విధిగా ఆచరించాలి.

ఖుర్బానీ అంటే జంతుబలి కాదు . మానవుడు దైవ మార్గంలో తన సర్వస్వాన్ని త్యాజిస్తానని చేసే ప్రకటన. దైవాన్ని విశ్వసించడం, దైవ మార్గంలో తన జీవితాన్ని గడపడం , మానవులందరూ సమానమని, ఒక్కటేనని నమ్మడం. చెడును నిరోధించడం. మంచిని పెంచడం. కష్టాలలో సహనాన్ని వహించడం. త్యాగనిరతిని చూపడం. దాతృత్వాన్ని కలిగి ఉండమనే సందేశాన్ని బక్రీదు పండుగ తెలియజేస్తుంది.


**మహమ్మద్ ఇమాముద్దీన్**
**జమాతే ఇస్లామీ హింద్ సభ్యుడు**
**మహబూబాబాద్**

ఖుర్బానీ మాంసాన్ని పేదలకు పంచడం ద్వారా పేదల పట్ల ప్రేమాభిమానాలను కలిగి ఉండాలని సందేశాన్ని బక్రీద్ పండుగ అందజేస్తుంది అంతేకాక ఈ పండుగ త్యాగము గొప్పతనాన్ని తెలుపుతుంది.

**మహమ్మద్ నయీం**
**ఎల్. ఐ.సి. ఏజెంట్**
**మహబూబాబాద్**

## హృదయ శకలం చలంకు
# రక్తాశ్రు వందనం...

ప్రతినెలా సృజన ప్యాకింగ్ చేసి, అడ్రసులు రాస్తున్నప్పుడు ఒక మూడు కాపీల ప్యాకెట్ మీద "టి ఎల్ ఎన్ చలం, జమీందార్ సత్రం, విజయవాడ" అనే అడ్రస్ రాయడంతో ఆ పేరు పరిచయం. బహుశా 1980–81 కావచ్చు. తర్వాత 1981 అక్టోబర్ లో గుడివాడలో జరిగిన విరసం సాహిత్య పాఠశాలలో పరిచయం అయినట్టు న్నాడు. 1982 మార్చ్ నుంచి సృజన అచ్చుకోసమో, ఇతర అచ్చుపనుల కోసమో, ఊరికేనో బెజవాడకు దాదాపు ప్రతి నెలా వెళ్లేవాణ్ని గనుక రెగ్యులర్ గా



కలవడం మొదలయింది. అప్పటికి బెజవాడ ఆయుర్వేద కాలేజీలో బిఎఎంఎస్ విద్యార్థిగా, రాడికల్ నాయకుడిగా ఉన్నాడు. రెండు మూడేళ్ల తర్వాత కృష్ణా జిల్లా విప్లవోద్యమ నిర్మాణంలో అజ్ఞాతవాసంలో ఉన్నాడన్నారు. అప్పటికింకా పార్టీ మీద నిషేధం లేదు గాని పూర్తికాలం కార్యకర్తలు నిర్మాణ అవసరాల కోసం అజ్ఞాతంగా ఉండేవారు. కలవడం కుదిరేది కాదు గాని అడపాదడపా తన పేరు, చేస్తున్న పనులు వినబడుతుండేవి.

1986 ఆగస్టులో నేను బెజవాడ ఆంధ్ర పత్రికలో చేరే సమయానికి తాను జిల్లా విప్లవోద్యమ నాయకుడిగా, జిల్లా కమిటీ సభ్యుడిగానో, జిల్లా కమిటీ కార్యదర్శిగానో ఉన్నాడనేవారు. అప్పటికే తానూ కాకరాల గారి పెద్దమ్మాయి గురుస్మృతీ సహచరులుగా ఉన్నారు. తాను సరోజ పేరుతో మహిళా సంఘ నిర్మాణంలో బైటనే ఉండేది. అప్పుడు కూడా చలం గురించి వినడమే తప్ప కలవడం జరగలేదు.

కాని నేను రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఒకరకంగా జీవన్మరణ స్థితిలో సలజ ఆస్పత్రిలో ఉన్నప్పుడు, నేను ఆస్పత్రిలో చేరిన రెండో రోజో మూడో రోజో, 1988 ఏప్రిల్ మొదటివారంలో కావచ్చు, ఒక రాత్రి నన్ను చూడవచ్చాడు. అప్పటికి రాష్ట్రంలో ఆట పాట మాట నిర్బంధం అమలవుతున్నది. "ఎందుకొచ్చావు ఇటువంటి పరిస్థితిలో" అన్నాను. "చూడకుండా ఉండలేకపోయాను" అన్నాడు. అంత మెత్తటి మనిషి.

తర్వాత ఎప్పుడో ఒకసారి పత్రికల్లో తన పేరు చదవడమూ, ఎవరో ఒకరు చెప్పిన కబురు వినడమూ తప్ప మరే సమాచారమూ, సంబంధమూ లేవు. పదహారేళ్ల తర్వాత మళ్లీ 2004 అక్టోబర్ 11న గుత్తికొండ బిలం బహిరంగ సభ వేదిక మీద కావలించుకున్న జ్ఞాపకం. ఆ తర్వాత వారం రోజులు మంజీర గెస్ట్ హౌజ్ లో ఎన్నో ఎన్నెన్నో మాటల, ముచ్చటల, చర్చల జ్ఞాపకాలు.

తర్వాత ఇరవై ఏళ్లకు ఇప్పుడిట్లా... అంతటి అపురూపమైన మనిషి, నిర్జీవంగా, మృతజీవిగా, అపారమైన దుఃఖం కలిగిస్తూ, రాజ్యం మీద అనంతమైన కసి రగిలిస్తూ...

చలం, నా హృదయపు మరొక శకలం, రాలిపోయింది. కన్నీటి జడిలో దుఃఖభరితమైన జోహార్లతో...

**ఎన్ వేణుగోపాల్...**
**వీక్షణం పత్రిక సంపాదకులు**

# నాగార్జున పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 6**

రామన్నపేట మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం డాక్టర్ నకిరేకంటి నాగరాజు నెలకొల్పిన నాగార్జున యుపిఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒకనాడు మేము ప్రైవేటు పాఠశాలల్లో వ్యతిరేకంగా ఉద్యమించామని వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు అంటే కార్పొరేట్ పాఠశాలను వ్యతిరేకించమని, ఇప్పుడు నెలకొల్పుతున్న పాఠశాలలో నిరుద్యోగ విద్యాధికులు ఏర్పాటు చేసే పాఠశాలల వల్ల వారు ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని వారు అన్నారు. మంచి నాణ్యతతో కూడిన విద్యను అందించాలని, తద్వారా విద్య రంగంలో నెల తొక్కుకుంటారని వారు సూచించారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యా అందించడం ద్వారా సమాజంలో కూడా విలువలు పెరుగుతాయి అన్నారు. విద్యా అనే జ్ఞానం మాతృభాష ద్వారానే సంతృప్తిగా అమ్ముతుందని వారు తెలిపారు. ఐదవ తరగతి వరకు మాతృభాష నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు మంచి వేతనం ఇవ్వాలని వారు సూచించారు. అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలుపుతూ పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ సోషల్ సైన్సెస్ ఈఏం ఆర్ సి డైరెక్టర్ రఘుపతి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి , జినుకల ప్రభాకర్, జెల్ల వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్, గుత్తా నరసింహారెడ్డి ,బొడ్డు సురేందర్ రావు ,గోదాసు శ్రీమన్నారాయణ, బండారు వీరబాబు, మంద సురేష్, పార్టీ హైదరాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ స్టాలిన్, గొలుసుల ప్రసాద్ ,కొమ్ము శేఖర్, యాదాసు యాదయ్య, గురుకు శివ తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో జయశంకర్
# బడి బాట కార్యక్రమం

**కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు**
**నాణ్యమైన విద్య**
**ఎంఈఓ బొబ్బిలిపాటి రామ్మోహన్ రావు**



**తొవ్వ, నర్సింహులపేట, జూన్ 06**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఎం ఈ ఓ రామ్మోహన్ రావు మాట్లాడుతూ కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్య అందుతుందని అన్నారు. ఎంపీడీవో కార్యదర్శి ఏపీవో అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్స్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామసభలో పాల్గొనడం జరిగింది. మరియు ర్యాలీని తీసి జయశంకర్ బడిబాట యొక్క ప్రతిజ్ఞను చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ ని పెంచాలని పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాల్ని అందరూ వినియోగించుకోవాలని ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని కోరుకోరటం జరిగింది.

# దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 6**

రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామానికి చెందిన ఎడ్ల కృష్ణారెడ్డి తండ్రి యొక్క దశదినకర్మకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం హాజరై వారి యొక్క చిత్రపటానికి నివాళులర్పించి పూలమాలలు వేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, హిడెన్ శ్రీనివాస్,గంట్ల దయాకర్, రెడ్డి ఎడ్ల మల్లారెడ్డి, ఎడ్ల రామచంద్రారెడ్డి,ఎడ్ల శ్రీధర్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి,వరికుప్పల కాశీరాం,తదితరులు పాల్గొనడం జరిగింది.



# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 6**



రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఇడం శ్రీనివాస్, కన్నెబోయిన బలరాం,పున్న వెంకటేష్, పిట్ట మహేందర్ రెడ్డి, గంట కరుణాకర్ రెడ్డి,ఎడ్ల మల్లారెడ్డి, వరికుప్పల కాశీరాం,పాశం సతీష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

## కూతురుని వేధించాడని 16 ఏళ్ల బాలుడిని హతమార్చిన అమ్మాయి కుటుంబసభ్యులు

తొవ్వ,ఎల్ బి నగర్ . జూన్ 06,



కూతురును వేధించాడని 16 వీళ్ళ బాలున్ని హతమార్చిన ఘటన హైదరా బాద్ కాప్రాలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే తన కూతురిని వేధిస్తున్నాడని హైదరాబాద్లో బాలుడి హత్యవివరాల్లోకి వెళితే తమ కూతురిని వేధించాడని 16 ఏళ్ల బాలుడిని హతమార్చిన అమ్మాయి కుటుంబం, హైదరాబాద్ -కాప్రాలో తన కూతురిని వేధిస్తున్నాడని 16 ఏళ్ల బాలుడు అయాన్ ను, పథకం ప్రకారం ట్రాప్ చేసి మూకుమ్మడిగా దాడి చేసిన అమ్మాయి కుటుంబ సభ్యులు.దీంతో తీవ్రంగా గాయపడ్డ బాలుడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్టు బంధువులు తెలిపారు.బాలుడు. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 06



రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బింగి నవ్యశ్రీ,, కడారి లింగస్వామి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం రెడ్డి తెలిపారు. వీరికి నెలకి వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు నాలుగు సంవత్సరాలు స్కాలర్షిప్ వస్తుందని తెలిపారు.ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించారు.ఇదే స్ఫూర్తితో తోటి విద్యార్థులు బాగా చదవాలని గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులో చదివించాలని కోరారు. మండలంలో స్కాలర్షిప్ సాధించిన ఘనత సిరిపురం పాఠశాలకు దక్కడం సంతోషం అన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం.. ట్రాఫిక్ జామ్



తొవ్వ : 6 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి

హైదరాబాద్లోని ఎల్బీనగర్, దిల్సుఖ్నగర్, కుషాయిగూడ, కాప్రా, ఈసిఐఎల్, ఏఎస్ రావ్ నగర్, చర్లపల్లి, నాగారం, రాంపల్లి, కీసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఈసిఐఎల్ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జి ఛ్ ఎం సి అధికారులు వర్షం నీరు వస్తున్నా లోతట్టు ప్రాంత ప్రజలని అప్రమతం చేసారు.

## ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అమోఘమైన పథకం, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు

**ఎన్ హెచ్ ఆర్ సి. గ్రేటర్ హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి తిరునగరి లావణ్య**

బాలానగర్ / జూన్ 06



ప్రభుత్వం నుండి నేరుగా మహిళలకు అందే పథకం ఏదైనా ఉందని అడిగితే అది కేవలం ఉచిత బస్సు ప్రయాణ పథకం మాత్రమేనని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) గ్రేటర్ హైదరాబాద్ సంయుక్త కార్యదర్శి తిరునగరి లావణ్య అభిప్రాయ పడ్డారు. నిష్పక్షపాతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న గౌరవమైన పథకం అని ఇందులో ఎలాంటి బేషజాలు ఉండకూడదని ఆమె అన్నారు. బస్సు ప్రయాణంలో ఇబ్బందులు ఉంటాయని, మహాలక్ష్మి పథకం లేనపుడు కూడా ఉన్నాయని ఆమె అన్నారు. రోజు బస్సుల్లో ప్రయాణం చేసే వాళ్ళు మహాలక్ష్మి పథకం ముందు వెనుక ఉన్నారని ఆమె గుర్తు చేశారు. ఉచితం అని అందరూ బస్సుల్లో చేయడం లేదని ఇతర వాహనాల్లో కూడా ప్రయాణం చేస్తున్నారని ఆమె తెలిపారు. అంతే గానీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం పెట్టిన పథకాలను అగౌరవపరచకుండా , మన హక్కుగా భావించి అవసరాల నిమిత్తం మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. కేవలం మహిళలకు సంబంధించిన ఉచిత బస్సు పథకం మాత్రమే రద్దు చేయాలనీ కొంతమంది కోరుకోవడం తగదని ఆమె అన్నారు. మహిళల కోసం పెట్టిన పథకాలను కొంతమంది సాటి మహిళలలే విమర్శించడం ఒక బాధ్యత గల పౌరురాలిగా తీవ్రంగా ఖండిస్తున్నాని ఆమె తెలిపారు. అనేక వ్యయ ప్రయాసలకోర్చి మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఆమె అభినందించారు.

# రైతుల సాధికారత కోసం విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్

**రైతులకు అనేక అంశాలపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు,వ్యవసాయ శాఖ అధికారులు**





వేములవాడ, జూన్ 06

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం,బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు,కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని రైతు వేదికలో శాస్త్రవేత్తలు,వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,విక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రూరల్ మండల వ్యవసాయాధికారిణి వినీత మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు సుస్థిర వ్యవసాయంలో భాగం గా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం,యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు,సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం,పచ్చి రొట్ట,పశువుల ఎరువు వాడకం,బిందు సేద్యం, రషీదులను ఎలా భద్రపర్చుకోవాలనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. సెంట్రల్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణమనే ఉద్దేశ్యంతో వికసిత్ కృషి సంకల్ప్ ఆభియాన్ అనే కార్యక్రమాన్ని మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. అరుణ్ బాబు,డా. పి.మాధవి, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా.శ్రుతి,కెవికె డా.మహేష్,శాస్త్రవేత్త జీ.ప్రభాకర్ శాస్త్రవేత్త ఫిషరీస్ శాస్త్రవేత్త,రూరల్ మండల వ్యవసాయాధికారిణి వినీత,హనుమాజీపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు,సెస్ డైరెక్టర్ దేవరాజం, ఫజులోద్దిన్ (ఏఈఓ), ఏఎంసీ డైరెక్టర్ శంకరయ్య,వ్యవసాయ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు సిద్ధార్థ్ రెడ్డి,ప్రజ్ఞ,రైతులు,మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రైతు మహోత్సవం ప్రారంభోత్సవం

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ లో జ్యోతి ప్రజ్వలన చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్**





హుస్నాబాద్, జూన్06

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో తెలంగాణ రైతు మహోత్సవ ఉత్సవం ఘనంగా జ్యోతి ప్రజ్వలన చేసిన మంత్రులు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.హుస్నాబాద్ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవం కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన 150 కి పైగా స్టాల్ లను పరిశీలించిన మంత్రులు స్టాల్ లలో ఆయిల్ ఫామ్, ప్రకృతి సిద్ధంగా పండించిన కూరగాయలు, ఉద్యానవన,పట్టు పరిశ్రమకు సంబంధించిన వాటిని పరిశీలించారు.భారీగా దిగుబడి వచ్చిన పామాయిల్ పంట పై అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రులు .పట్టుగుళ్ళ దండలను పరిశీలించారు.నూనె గింజల ఉత్పత్తి స్టాల్ లను పరిశీలించారు ఆధునిక సాంకేతికత తో కూడిన వ్యవసాయంలో అధునాతన యంత్రాలను పరిశీలించారు.డ్రిప్ ఇరిగేషన్ ,కొత్తగా వచ్చిన స్ప్రింక్లర్లను పరిశీలించారు. పండ్ల రకాల నూతన వంగడాలను పరిశీలించారు. వివిధ రకాల పంటల విత్తనాలను పరిశీలించారు.చీడ పీడల నుండి పంటలను రక్షించడానికి ఉపయోగించే క్రిమి సంహారక మందుల గురించి ఆరా తీశారు.నీలి విప్లవం ద్వారా చేప పిల్లల ఉత్పత్తి ,శనిగరం ప్రాజెక్ట్ లో విడుదల చేసిన చేపలను ఎక్స్పరిమెంట్ ద్వారా వివరించిన అధికారులు పాడి పరిశ్రమ పాల ఉత్పత్తి స్టాళ్లు ,మేకలు ,గొర్రెలు ,ఆవులు ,గేదెలు ,కృత్రిమ గర్భధారణ తదితర వాటినీ పరిశీలించారు. అంజిరెడ్డి, ఎమ్మెల్సీ పంటల వేసిన తర్వాత వచ్చిన పంటలు ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా ఉంటే రైతులకు లాభాలు ఉంటాయి.రైతులను ఒక గ్రూప్ గా ఏర్పాటు చేసి కొత్త టెక్నాలజీ.. డ్రోన్ ల వినియోగాన్ని పెంచాలి.4 సంవత్సరాల్లో వరికి ఎంత పెట్టుబడి ఎంత దిగుబడి వస్తుందో ఆయిల్ ఫామ్ కి ఎంత వస్తుందో చూడండి.ఇన్ కామ్ టాక్స్ ద్వారా ఎక్కువ సబ్సిడీ లు వస్తాయి.రైతులు టెక్నాలజీ వాడకాన్ని పెంచుకోవాలి.నకిలీ విత్తనాలు రాకుండా రాష్ట్ర,జిల్లాలో టాస్కోర్స్ పెంచుకోవాలి. రాయల్ నాగేశ్వరరావు ,రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ విత్తనాలు ,గిట్టుబాటు ధరలు ,యంత్రాలకు సబ్సిడీ అందిస్తూ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుంది. 30 సంవత్సరాల క్రితమే ఆయిల్ ఫామ్ వేసి రాష్ట్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శంగా నిలిచారు.ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుంది.రైతు మహోత్సవం ద్వారా ప్రతి వ్యవసాయ అంశాలు ఆధునిక యంత్రాల పై అవగాహన కల్పిస్తాం. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఎత్తైన ప్రాంతం ఇక్కడ తొండలు గుడ్లు పెట్టే ప్రాంతం గా ఉండే గతంలో వైఎస్సార్ శంకు స్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్ట్ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కాలువలు వేగంగా పూర్తి చేస్తున్నాం.వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక యంత్రాలు , కిసాన్ మేళా రైతులకు అవగాహన కల్పిస్తారు.సిద్దిపేట ,కరీంనగర్ ,హనుమకొండ ,వరంగల్ జిల్లా రైతులు పాల్గొని అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. ఎన్ని పనులు ఉన్నా రైతు మహోత్సవాన్ని ఉపయోగించుకొని హార్టికల్చర్ , సేరికల్చర్ తదితర వాటిపై అవగాహన కల్పించుసుకోవాలి.అడగగానే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ ప్రాంత రైతులు చైతన్యం అయి మరింత ఆదాయాన్ని పెంచుకునే విధంగా ఇది ఉపయోగపడుతుంది విద్యాలయాలను పెంచడం ,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి కృషి చేయడం ,కొండలు ,గుట్టలతో ఉన్న ఇక్కడ టూరిజం అభివృద్ధి చేయడం ,ఈ ప్రాంతం 90 శాతం పాడి పశువులతో ఉన్న ఇక్కడ మరింత అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం గ్రామీణ ప్రాంతాలుగా ఉన్న ఈ నియోజకవర్గాన్ని మరింత ఆదర్శవంతంగా చేస్తాం.ఈ నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కారం చేయడానికి పెద్దమ్మ సహకారం తీసుకుంటాం. రైతుల సహకారం కావాల మూడు రోజులు జరిగే ఈ రైతు మహోత్సవం ఉపయోగించుకోవాలి.హుస్నాబాద్ రైతాంగం ఎక్కడికి వెళ్లిన చెప్పేలా తెలంగాణ రైతాంగానికి మార్గదర్శకత్వం కావాలి.రైతులకు అవగాహన కలిగేలా వచ్చే మూడు రోజులు కార్యక్రమాలు ఉండాలి.ఇక్కడికి వచ్చిన స్టాల్ లు ఓపికగా మా రైతులకు చెప్పాలి.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ఆదాయాన్నిపెంచుకోవాలి. అలా కావాలి అంటే మానవాళి కి కావలిసిన అన్ని పంటలు పండించాలి.మన తాతలు రెండు కిలోల యూరియా వాడితే మనం 150 కిలోల యూరియా వాడుతున్నాం.మన పంటలు ఇతర దేశాలు కోమలి అంటే వారు టెస్ట్ చేసినప్పుడు అది పనికి వచ్చేలా ఉండాలి.ప్రకృతి సిద్ధంగా సేంద్రీయ ఎరువులతో పంటలు పండించాలి.అప్పుడే మన ధాన్యానికి ఎక్కువ డిమాండ్ ఉంటుంది.వ్యవసాయ యూనివర్సిటీ వీసీ కు ,ప్రొఫెసర్లు , శాస్త్రవేత్తలు, అనుభవం ఉన్న రైతుల ద్వారా మీరు నేర్చుకోండి.మన భూమికి ఏ పంట అవసరం.ఏ పంట వేస్తే ఆదాయం అధికంగా వస్తుంది అని చూసిన తర్వాత పంటలు వేయాలి.మనం ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు తెచ్చుకునే పరిస్థితి వచ్చింది. మనం ఇతర రాష్ట్రాలు ఇతర దేశాలకు కూరగాయలు పంపించే స్థాయికి రావాలి. తెలంగాణ రైతులను కాపాడుకుంటూనే సంతోషంగా ఉంటారని 35 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం.ఈ సంవత్సరం రైతు భరోసా ..రైతులు పంటలు వేయకముందే మీ ఖాతాలో డబ్బులు జమ అవుతాయి. రైతాంగానికి కావాల్సిన ఎన్ని కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుంది.హుస్నాబాద్ లో గోదాములు ఏర్పాటు చేస్తాం.హుస్నాబాద్ కి దగ్గరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉంది.వచ్చే నెలలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం.ఆయిల్ ఫామ్ ద్వారా మూడవ సంవత్సరం నుండే ఆదాయం వస్తుంది.అంతర పంటలు ద్వారా ఆదాయం వస్తుంది.హార్టికల్చర్ నుండి కూడా పైసలు వస్తున్నాయి.కేంద్రం పూర్తిస్థాయిలో ఎరువులు సప్లై రావడం లేదు.ఎరువులు యూరియా ముందే బఫర్ స్టాక్ పెట్టుకున్నాం.విత్తనాలు కొరత లేదు.నష్టం వస్తున్న ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు సన్ ఫ్లవర్,జొన్నలు ,మక్కలు, పెసలు కూడా కొనుగోలు చేశాం.దీనిపై కూడా రాజకీయాలు మాట్లాడడం మంచిదికాదు.ప్రభుత్వం ,ప్రతిపక్షాలు రాజకీయాలకు అతీతంగా రైతులను ఆత్మీయంగా దగ్గర పెట్టుకోవాలి.కేంద్రం ఒత్తిడి తెచ్చి ఆయిల్ ఫామ్ మీద మీరు ప్రకటించిన మద్దతు ధరకు రైతుల దగ్గర నుండి ధాన్యం కొనాలని కేంద్రం కొనాలని డిమాండ్ చేస్తున్నాం.పాడి పరిశ్రమ , ఆవులు ,గేదెలు ,చేపలు వ్యవసాయ అనుబంధ రంగాల పెంచాలి.మునగ ద్వారా మంచి ఆదాయం వస్తుంది.హుస్నాబాద్ రాబోయే రోజుల్లో పచ్చని పాడి పంటలతో సశ్యశ్యామలంగా ఉండాలి. రైతు మహోత్సవం లో మూడు రోజుల పాటు అన్ని అంశాల పై అవగాహన కల్పించాలి.రైతులు మీ సమస్యలు చెప్పాలి..మీ అనుభవాలు కూడా చెప్పాలి.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146